*బిడ్డని కనగానే తల్లికాదనే నిజాన్ని ఆమె గ్రహించేసరికి తెలిసిందేమిటి?*

# పొంగు

## పొట్టి ముత్యాల వనజ కథ

మత్తుగా కదిలింది. మెత్తటి ఫోమ్ బెడ్ పై.

వొళ్ళంతా పలపరంతో... అదోలా చలి జ్వరమొచ్చినట్లుగా వుంది.

విశాలమైన ఆమె కళ్ళు ఎర్రబారి అరమోడ్పులవుతున్నాయి.

వేడి నిట్టూర్పులతో ఆ ఎసి గది వెచ్చగా మారిపోతోంది.

మెల్లగా ముందుకి వంగి ఆ ప్రక్కనే టీపాయి పైనున్న బుట్టను అందుకుని జాగ్రత్తగా వొడిలో పెట్టుకుంది.

అందులోంచి వస్తున్న సువాసనకి తన్మయత్వంతో తేలియాడసాగింది కొద్దిసేపు.

అప్పుడు తన చేతుల్ని ఆ బుట్టపై నుండి తీసి పైకి చాపింది.

జిప్ పూర్తిగా క్రిందకి లాగేసి నైటీని కుప్పగా పడేసింది. బ్రా హుక్ ఫట్‌మన్పించింది.

అంతే! మరుక్షణం చెరలోంచి బయటపడ్డ కామినీల్లా మిసమిసలాడుతున్నాయి పాలిండ్లు.

సున్నితమైన తన చేతి వ్రేళ్ళతో సుతిమెత్తగా నిమురుకుంటూ బుట్టలోవున్న మల్లెపూలను దోసిలినిండా తీసుకుని తన బ్రెస్ట్‌పై కప్పుకుంది నిండుగా.

ఆ పూలు జారిపోకుండా తన రెండు చేతి వ్రేళ్ళనీ వెడల్పు చేసి 'ఆ రెండింటనీ' పట్టుకు నుండి పోయిందాలాగే సుకుమారంగా.

అపర శకుంతలలా వున్న ఆమె అందచందాలు ఎదురుగా వున్న నిలువుటద్దంలో కన్పడేసరికి మురిసిపోసాగింది ద్విజ.

పాలకోసం గుక్కపట్టి ఏడుస్తున్న పసిగు



డ్డు ఆకలిని కూడా పట్టించుకోకుండా.

ఆ రోజు.... పెళ్ళి చూపుల్లో తనను చూసిన మరుక్షణమే మంత్రముగ్ధుడిలా మారిపోయాడు అభయ్!

ఆమెకి తెలుసు. అచ్చెరువుతో ఆ చూపు ఎక్కడాగిపోయిందో.

అందుకే... సత్యభామలా నవ్వుకుంది సగర్వంగా.

"ఇదంతా మేము పూర్వజన్మలో చేసుకున్న పుణ్యఫలం గనకే మా అమ్మాయికి గొప్ప సంబంధం కుదిరింది"అని అందరితో చెప్పుకుంటున్న తన తల్లిదండ్రుల్ని చూసి పెదవి విరిచింది వెక్కిరింపుగా.

పెళ్ళయిన తరువాత పలుచని షిఫాన్ శారీ కట్టుకుని గుండెలు కొట్టొచ్చేట్టు కన్పించేలా లోనెక్ బ్లౌజ వేసుకుని ఏ ఫంక్షన్కి వెళ్ళినా అక్కడున్న వారందరూ లొట్టలేసుకుంటూ కళ్ళు విప్పార్చి మరీ చూసేవారు పరిసరాల్ని మరచి.

ఆడాళ్లు మాత్రం తన వొంపుసొంపుల వంక జెలసీతో చూస్తూ వుడికిపోయేవారు.

"ద్విజా జీవితమంతా ఇక్కడే తలవాల్చి సేద తీర్చుకోవాలనుందోయ్" తపనగా అంటూ నూలుపోగైనాలేని తన ఎదపై ఎత్తయిన శిఖరాగ్రాల మధ్యనున్న సన్నని పాయలాంటి లోయలో తలను జొనుపుతూ ఆర్తిగా తెల్లారేంతవరకూ హత్తుకుపోయిన భర్తను చూసి తను పారవశ్యంతో మునిగిపోయేది. కాలేజ్ డేస్లో తన పొందుకోసం పిచ్చాళ్ళయిపోయిన మజ్నూలను తలచుకుంటూ.

"ద్విజా అసలు నువ్వు ఆడదానివేనా?" అప్పుడే ఆఫీసునుండొచ్చిన భర్త ఆకలితో ఏడుస్తున్న పసిగుడ్డును సముదాయించడానికి ప్రయత్నిస్తూ సీరియస్గా అన్నాడు.

ఇన్నేళ్ళగ్గానూ మొట్టమొదటిసారిగా అతడి కోపాన్ని చూసి కించిత్ ఆశ్చర్యపోయినా ఆ తరువాత నార్మల్ పొజిషన్కొస్తూ

"పోతపాలు తాగనప్పుడు ఏవడేం చేస్తాడు" కటినంగానే సమాధానమిచ్చింది.

"ఏం ఆ పూలతో అలా పాలను ఎండగట్టకపోతే బిడ్డకు పట్టకూడదూ. ఇలాగే మొదటి బాబుకు పాలివ్వకుండా పొట్టన బెట్టుకున్నావ్. అయినా నీకు జ్ఞానం రాలేదు ఛీ ఛీ నువ్వసలు కన్నతల్లివేనా!"

"మీరెన్నయినా అనండి. నేను మాత్రం చచ్చినా ఇవ్వను. నా అందాన్ని పాడు చేసుకోను. పనిమనిషితో అక్కడున్న పాలసీసా తెచ్చి నోట్లో పెట్టమనండి. ఆకలేస్తే తాగుతాడు. లేదా పోతాడు"పుల్లవిరుపుగా అంది.

"కన్న మమకారాన్ని నువ్వు తెంపుకున్నా నేను చంపుకోలేను మైండిట్"

"బెదిరిస్తున్నారా" బింకంగా అంది.

"బెదిరింపు కాదు. అర్థింపు. నీకెలాగూ మనసు కరగదు. సరే రంగినే అడుగుతాను. తన బిడ్డతోపాటువీడికీ తన చనుబాలతో కడుపు నింపమని"

"నో! ఒక లేబర్ దానిపాలు నా బిడ్డ తాగడానికి వీల్లేదు"గది గోడలు దద్దరిల్లేలా గట్టిగా అరిచింది.

ద్విజ మాటల్ని పట్టించుకోకుండా విసురుగా వెళ్ళిపోయాడక్కడున్నుండి అభయ్

"డాక్టర్ ప్రమాదమేమీ లేదు కదూ" బాధగా అడుగుతున్నాడు.

"డోన్ట్ వర్రీ మిస్టర్ అభయ్! షి విల్ బి ఆల్రైట్" అంటూ ధైర్యం చెబుతున్నట్లుగా అతని భుజంపై తట్టి తన ఛాంబర్లో కెళ్ళిపోయాడు.

కట్టలు తెంచుకుని వరదలా పొంగుతున్న ద్విజ దుఃఖాన్ని మాత్రం ఎవరూ ఆపలేకపోతున్నారు.

తన అన్యోన్య దాంపత్యానికి ప్రతిరూపంగా పుట్టిన మొదటి బిడ్డ తల్లి పాలకోసం అలమటిస్తూ పురిట్లోనే చనిపోయినప్పుడు కూడా ఆమె ఇలా ఏడవలేదు,.

రొమ్ముల్లో పాలు గడ్డగట్టి సలపరంతో చలి జ్వరమొచ్చినప్పుడు వొక్క కన్నీటి బొట్టు రాలలేదు.

తన ఎదురుగా ఓ మూలన కూర్చున్న రంగి బ్లౌజుపైకి లేపి తన పేగు తెంచుకుపుట్టిన బిడ్డకి పాలు పడుతుంటే

రంగి మెడలోని మాసిపోయిన బొందారంలోని నల్లపూసలతో ఆ పసికందు ఆనందంతో ఆడుకుంటూ మరో చేత్తో ఆ అమృత భాండాన్ని వొడిసి పట్టుకుని ఆతృతగా పాలను చప్పరిస్తూ తాగుతుంటే

అందంకోసం అర్రులు చాస్తూ తను పోగొట్టుకున్న సుఖమేమిటో ద్విజ కిప్పుడర్థమవుతోంది.

తను పంచుకోవాల్సిన ఆ మధురిమ రంగి పొందడం చూస్తున్న ఆమె హృదయం ఈర్ష్యతో భగ్గుమంటోంది. గుండెలు ఆవేదనతో ఆక్రోశించసాగాయి.

ఆ దృశ్యాన్ని తన భర్త ఆశగా అటే చూస్తుంటే తల్లడిల్లిపోతూ.

ఒక్కంగలో పరుగున వెళ్ళి తన బిడ్డను లాక్కుని ఆర్తిగా గుండెలకి హత్తుకోవాలని వుంది.

కడుపారా పాలు పట్టాలని ఆమెలోని మాతృహృదయం ఉప్పెనలా పొంగుతోంది.

కానీ గడ్డలుగా మారిన బ్రెస్ట్ క్యాన్సర్ అనే పేరుతో పెకిలించి వేయబడడంతో

వెక్కిరిస్తోంది ద్విజని గుంటలా మారిన తన గుండె.

*

